గణతంత్ర దినోత్సవాలకు అతిథిగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ రాకపోవచ్చునని ఒక వార్త. అది నిజమే అయితే, ఇది బైడెన్ ప్రభుత్వపు వైఫల్యం. ఆహ్వానాన్ని వాళ్లు బహిరంగపరిచి, ఇండియాను దానికి కట్టుబడి ఉండేలా చేశారు. కేవలం ఆరు వారాల వ్యవధి మాత్రమే ఉండటంతో ప్రత్యామ్నాయం కోసం ఇండియా ఇప్పుడు ఘర్షణ పడాల్సి ఉంటుంది. 'రెండో ఎంపిక' కావడం మరొక ఇబ్బంది అవుతుంది. యూఎస్ అస్తవ్యస్త దౌత్యానికి ఇదొక నిదర్శనం. కొంత ప్రాథమిక విచక్షణ, తంత్రం పాటించివుంటే ఈ డ్రామా లేకుండాపోయేది.

– సదానంద్ ధూమే, కాలమిస్ట్

ఇరు వైపులా...



'ఇజ్రాయిల్ అనుకూల', 'పాలస్తీనా అనుకూల' లాంటి పదాలు నాకు నచ్చవు. ఎందుకంటే, ఎంపిక ఏదో ఒకవైపు ఉండాలన్న భావనను అవి కలిగిస్తున్నాయి. ఇజ్రాయిల్ ఉనికిలో ఉండే హక్కుకు సానుకూలంగా ఉంటూనే, పాలస్తీనా అనుకూల స్వేచ్ఛ కోసం నిలబడొచ్చు.

– జెమీమా గోల్డ్‌స్మిత్, స్క్రీన్‌రైటర్

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

ఇన్ బాక్స్

బహుముఖ సేవకుడు

కల్లూరి సత్యనారాయణ శాస్త్రి (కేఎస్ శాస్త్రి) స్వాతంత్ర్య యోధులు, గాంధేయవాది, కార్మిక పోరాట నాయకుడు, లోక్ నాయక్ జయప్రకాష్ సంపూర్ణ క్రాంతి కోసం పాటుపడిన త్యాగశీలి, పుస్తకాల ప్రచురణకర్త, లైబ్రరీ వ్యవస్థాపకులు, పర్యావరణ పరిరక్షణాశీలి. ఆయన 1922 నవంబర్ 16న జన్మించారు.

విజయనగరంలో 1942 ఆగస్టు 9న 'క్విట్ ఇండియా' ఉద్యమ సమయంలో కళాశాల విద్యార్థుల సమ్మెకు గాంధీజీ స్ఫూర్తితో నాయకత్వం వహించి నాలుగు నెలల పాటు కఠిన జైలు శిక్ష కూడా అనుభవించారు. 'ఆంధ్రా నేతాజీ'గా కొనియాడబడిన మద్దూరి అన్నపూర్ణయ్య వీరికి స్వయానా బావ. స్వాతంత్ర్య సమర యోధ వెంకట రమణమ్మకు భర్త. ప్రఖ్యాత కవి ఆరుద్ర ఆయనకు సహాధ్యాయి కాగా, ప్రసిద్ధ ఇంగ్లీషు జర్నలిస్టు జీఎస్ భార్గవ కళాశాలలో సీనియర్. జస్టిస్ పున్నయ్య వీరికి మిత్రులు. ఆయన విద్యార్థి దశలోని మిత్రులైన ఎందరో తర్వాతి కాలంలో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా రాణించారు, కానీ శాస్త్రి మాత్రం అధికారానికి దూరంగా కార్మికరంగానికీ, సేవారంగానికీ దగ్గరగా ఉంటూ వచ్చారు.

సుమారు నాలుగు దశాబ్దాల కాలం (1947 నుంచి 1987) బొబ్బిలి, సీతానగరం, ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాలకూ; భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ కార్మిక సంఘానికీ, గరివిడిలోని ఫెర్రో ఎల్లాయిస్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్‌కూ; ఆంధ్ర షుగర్స్ వర్కర్స్ ఫెడరేషన్‌కూ, ఆల్ ఇండియా ఎన్ఎండీసీ వర్కర్స్ ఫెడరేషన్ వంటి కార్మిక సంఘాలకూ నాయకుడిగా ఎంతో కృషి చేసి మంచి ఫలితాలు సాధించారు. అలాగే 'కార్మిక జగత్' అనే పక్షపత్రికకు దాదాపు ఏడేళ్ల పాటు సంపాదకత్వం వహించారు.

విద్యార్థి దశలో విజయనగరంలో కస్తూర్బా గాంధీ పేరున రీడింగ్ రూమ్ ప్రారంభించిన కేఎస్ శాస్త్రి 1985లో విశాఖలో 'గాంధీ సెంటర్'నూ, దానికి అనుబంధంగా గాంధీ సాహిత్యపు గ్రంథాలయాన్నీ వృద్ధి చేశారు. గాంధీ భావజాలాన్ని ప్రచారం చేసినందున ప్రజలు ఆయనను 'గాంధీ శాస్త్రి'గా పిలిచేవారు. విశాఖపట్నంలో స్వల్ప అనారోగ్యం తర్వాత 94 ఏళ్ల వయసులో 2016 డిసెంబర్ 13న కన్నుమూశారు.

– డా నాగసూరి వేణుగోపాల్ । 94407 32392
(నేడు కె.ఎస్. శాస్త్రి వర్ధంతి)

పరివర్తనా కేంద్రాలుగా మన కారాగారాలు

అభిప్రాయం



చిలుకూరి శ్రీనివాసరావు

ఇంతవరకూ శిక్షా కేంద్రాలుగా ఉన్న కారాగారాలు ఇక పరివర్తన కేంద్రాలుగా మారనున్నాయి. అందుకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జైళ్ళలో భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. శిక్షాకాలం పూర్తయినా చాలామంది ఖైదీల మానసిక స్థితిలో మార్పు రావడం లేదు. జైలు నుంచి బయటకు వచ్చాక వారికి సరైన ఉపాధి దొరక్కపోవడంతో మళ్లీ నేరాలకు పాల్పడి తిరిగి జైలుకు చేరుతున్నారు. కొందరు న్యూనతతో ఆత్మహత్యలు చేసుకోవడం కూడా కనిపిస్తుంది.

రాష్ట్రంలో రాజమహేంద్రవరం, విశాఖపట్నం, కడప, అనంతపురం కేంద్ర కారాగారాలతో పాటు మొత్తం 80 జైళ్లు ఉన్నాయి. ఈ ఏడాది ఆగస్టు నాటికి 8,499 మంది ఖైదీలు రాష్ట్రంలో వివిధ జైళ్లలో ఉన్నారు. నాలుగు కేంద్ర కారాగారాలతో కలిపి 15 జైళ్లను తొలి దశలో పరివర్తనా కేంద్రాలుగా మార్చ డానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. మూడు కేటగిరీలుగా ఖైదీలను గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తారు. ఏడాదిలోపు శిక్ష పడిన ఖైదీలు, ఏడాది కంటే ఎక్కువ శిక్ష పడిన ఖైదీలు, రిమాండ్ ఖైదీలు అనే కేటగిరీలుగా వర్గీకరించి వాళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. వీటి కోసం జైళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.



ఈ పరివర్తన కార్యక్రమం కోసం ప్రతి జైల్లోనూ ప్రత్యేక నిపుణుల బృందం ఏర్పాటవుతోంది. మానసిక వైద్య నిపుణులు, సంక్షేమ శాఖ అధికారులు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సేవా సంస్థ (ఎన్జీవో), సామాజిక కౌన్సిలర్, ఆర్థిక రంగ నిపుణుడు, చిన్న తరహా పరిశ్రమల శాఖ అధికారులు, విద్యావేత్తలు తదితరులు ఈ బృందంలో సభ్యులుగా ఉంటారు. ఖైదీల్లో హింస, నేర ప్రవృత్తి రూపుమాపటం, చట్టానికి బద్ధుడయ్యే పౌరుడిగా తీర్చిదిద్దడం; తన జీవితానికీ, కుటుంబానికీ అవసరమయ్యే ఆర్థిక ప్రణాళికలను వేసుకోగలగటం; విద్య, వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం; కుటుంబ సమస్యలను పరిష్కరించుకోగలగటం, ప్రేమ తత్వాన్ని నింపటం, సామాజికంగా గౌరవ జీవనం ఆవశ్యకతను తెలియజేయడం, న్యూనతా భావాన్ని తొలగించడం, ఆత్మస్థైర్యాన్ని కలిగించటం, ఉత్సాహాన్ని నింపడం తదితర అంశాలపై ఖైదీలకు కౌన్సిలింగ్, శిక్షణ ఇస్తారు. క్యాటగిరీల వారీగా వారానికి, 15 రోజులకూ, నెలకూ, ఆ తర్వాత 45 రోజులకూ కౌన్సెలింగ్ ఇస్తూ ఉంటారు. ప్రతి ఖైదీని అక్షరాస్యునిగా తీర్చిదిద్ది కనీసం సంతకం చేసే స్థాయికి తీసుకురావాలనేది ఈ పరివర్తన సంకల్పం.

వారి అభివృద్ధి నివేదికను ఎప్పటికప్పుడు ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేస్తారు. వారి సామాజిక పరివర్తన తీరును విశ్లేషించి తదనుగుణంగా తదుపరి చర్యలు తీసుకుంటారు. ఖైదీలకు సంబంధించిన తుది నివేదిక కాపీని వాళ్లు జైలు నుంచి విడుదలయ్యాక సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపుతారు. అక్కడ పోలీసులు వాళ్ల సామాజిక ప్రవర్తనపై ఒక కన్నేసి ఉంచుతారు. అవసరమైతే మంచి మార్పుతో బయటకు వచ్చిన ఖైదీల స్వీయ అనుభవాలతో పలువురికి కౌన్సిలింగ్ ఇప్పించే విధానాలు కూడా కార్యచరణలో ఉన్నాయి.

ఇప్పటికే పెద్ద జైళ్లలో ఖైదీలకు డైరెక్ట్ టెన్త్ ఇంటర్మీడియట్, దూర విద్యా విధానం ద్వారా డిగ్రీ, పీజీ చదువులు కొనసాగుతున్నాయి. 'స్కిల్ ఇండియా' ద్వారా ప్లంబింగ్, వెల్డింగు, వీవింగ్, టైలరింగ్ తదితర వృత్తుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఏపీ ప్రభుత్వం జైళ్లలో తలపెట్టిన పరివర్తన తొలి దశ కార్యక్రమం విజయవంతం అయితే మలిదశలో మిగతా అన్ని జైళ్లకూ విస్తరించడం సాధ్యమవుతుంది. నేరాల సంఖ్య తగ్గి, శాంతి భద్రతలు కట్టుదిట్టమై, జైళ్ల నిర్వహణలో మన రాష్ట్రం దేశానికే స్ఫూర్తిగా నిలవనుంది.

వ్యాసకర్త జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత । 89859 45506

సర్వాంతర్యామి

అతనొక రైతు. భగవంతుడి పట్ల ఎనలేని భక్తి. పేదవాడే అయినప్పటికీ తృప్తిగా బతుకుతున్నాడు. అతనికి భార్య, కొడుకు ఉన్నారు. ఓ రోజు దేవుడికి నమస్కరిస్తూ తనకు దర్శనమిచ్చి అనుగ్రహించమని కోరాడు. అతని ప్రార్థన ఫలించి భగవంతుడు అతని కలలో కనిపించి 'వచ్చే బుధవారం నాడు నేను మీ ఇంటికి వస్తా'నన్నాడు. కాస్సేపటికి కల చెదిరి అతను లేచి కూర్చున్నాడు. ఈ విషయాన్ని భార్యాబిడ్డలతో చెప్పి



జ్యోతిర్మయం

ఆనందించాడు. దేవుడు వచ్చినప్పుడు ఏదైనా ఒక తీపి పదార్థం చేసి పెట్టాలనీ, ఓ కొత్త చెప్పుల జత ఇవ్వాలనీ, ఓ శాలువ కప్పి సత్కరించాలనీ భావించి అన్నింటినీ సిద్ధం చేసుకొన్నారు.

దేవుడు వస్తానన్న బుధవారం రానే వచ్చింది. ఓ స్త్రీ తన కొడుకుతో వీరింటికేసి వస్తూ ఆకలితో సొమ్మసిల్లి పడిపోయింది. రైతు ఆ ఇద్దరినీ ఇంట్లోకి తీసుకుపోయి దేవుని కోసం వండిన తీపి పదార్థాన్ని వారికి తినిపించాడు. ఆమె వెళ్ళిపోయింది. మిట్ట మధ్యాహ్న సమయానికి ఓ బిచ్చగాడు అతనింటి ముందు కొచ్చి 'పాత చెప్పులు ఉంటే ఇవ్వండి' అని అడిగాడు. రైతు దేవుడి కోసం ఉంచిన చెప్పుల జతను అతనికిచ్చాడు. 'మీరెప్పుడూ చల్లగా ఉండాల'ని దీవించి బిచ్చగాడు వెళ్లిపోయాడు. చీకటి పడి చలి మొదలైంది. ఓ పెద్దాయన అతనింటి ముందరకొచ్చి వణుక్కుంటూ నిలబడ్డాడు. అతని పరిస్థితి గమనించిన రైతు దేవుడికి కప్పాలనుకున్న శాలువను కప్పి పంపాడు. కానీ దేవుడి జాడ లేదు. రైతు ఎంతో బాధపడ్డాడు. మాటిచ్చిన దేవుడెందుకు రాలేదని బాధపడ్డాడు. అప్పుడు ఓ అశరీరవాణి వినిపించింది. 'ఈ రోజు నేను మూడు సార్లు మీ ఇంటికి వచ్చి నీ సేవలు అందుకున్నాను' అని చెప్పాడు. రైతు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యాడు. 'మానవ సేవే మాధవ సేవ' అంటే ఇదే మరి. దేవుడి తలంపుతోనే మనమందరం ఇక్కడ ఉంటున్నాం. ఓ కుక్కకు పిడికెడు అన్నం పెట్టేటప్పుడు దానిని దేవుడిగా తలచి ఆకలి తీర్చాలి. దేవుడు సర్వాంతర్యామి అన్నది మరచిపోకూడదు.

– యామిజాల జగదీశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.సి జి2/2458/2022 తేదీ: 11-12-2023

ఫారము - 6 (ఎ)

(2013 వ సంవత్సరము 30 వ చట్టం భూసేకరణ, పునరావాసము, పున: స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం లో సెక్షన్ 1.1 (1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2018లో రూల్ -19 సబ్ రూల్ - (1) ననుసరించి

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, గుడ్లూరు మండలము, చేవూరు గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కాకినాడ వారు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని , కోరినందున మరియు శ్రీయుత జిల్లా కలెక్టరు , శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు అవసరమని భావించినందున భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో పునరుపాధి కల్పన చట్టం-2013 నందలి 11 వ విభాగపు 1 వ ఉప విభాగములోని నిబంధనలనుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది.

2018 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము, చేవూరుగ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

ఈభూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూలేవు.శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు వారు చట్టంలోనివిభాగము 12 కింద ఇవ్వబడిన అధికారములను వినియోగించు కునేందుకు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్మారిటైమ్ బోర్డ్ , కావలి వారికి, వారి సిబ్బంది, పని వార్లకు ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టం లోని సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కావలి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము మరియుకొనుగోలు(క్రయ విక్రయాలు) ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లోని సెక్షన్ -15 ననుసరించి భూ సేకరణ పై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములోగా శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (యల్.ఎ. యూనిట్) ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కావలి వారి ఎదుట అభ్యంతరాలు దాఖలుచేసుకొనవచ్చును.

పై అవసర నిమిత్తమైగుడ్లూరు మండలము, చేవూరుగ్రామము నందు గల ఈ క్రింద పొందుపరచిన విధముగా **య.996.225** సెంట్లు భూమినిభూసేకరణ కొరకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది.

షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలము : గుడ్లూరు గ్రామము : చేవూరు

క్రమ సం.	సర్వే నెం. సెబ్ డివిజన్ నెం.	పూర్తి విస్తీర్ణం	భూమి రకం	సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/ అనుభవదారు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టిన ములు మరియు ఇతర ముల వివర ములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	1	3.72	అసైన్మెంట్	3.24	నక్కల లక్ష్మమ్మ (శేషయ్య) & ఇతరులు	124 రావూరు	402	చెన్నయ పాలెం	4,3,5	
2	4	6.3	పట్టా	0.235	ఇతరులు	11, 75	3	1	12	
3	16	3.74	పట్టా	0.750	ఇతరులు	21	17	14,15	20	
4				0.420	గొల్లపోలుఅదిశేషయ్య (సుబ్బరాయుడు)	21	17	14,15	20	
5				0.700	కాటంగారిపరసమ్మ (కాటంగారి)	21	17	14,15	20	
6				0.800	పొంతగానిసిద్దయ్య (మునలయ్య)	21	17	14,15	20	
7				0.400	పొంతంప్రభాకర్ (తిరుపాలు)	21	17	14,15	20	
8				0.270	ఇతరులు	21	17	14,15	20	
9				0.400	ఇతరులు	21	17	14,15	20	
10	17	0.84	పట్టా	0.500	తోడేటిశ్రీనివాసులు (వంజీవయ్య)	16	33	14	2	
11				0.340	ఇతరులు	16	33	14	2	
12	18	2.68	పట్టా	1.385	తోడేటిశ్రీనివాసులు (వంజీవయ్య)	17,20	67	399	64,19	
13				1.195	నక్కలరమణమ్మ (రామయ్య)	17,21	67	399	64,20	
14	23	0.3	పట్టా	0.300	(ఇతరులు)	24	22	82	93	
15	27	0.67	పట్టా	0.670	ఇతరులు	26	22,28	-	25	
16	35	2.34	పట్టా	2.34	ఇతరులు	34	36	33	34	
17	58-1	0.08	అసైన్మెంట్	0.08	ఇతరులు	55, 56,	59, 60	21	80	
18	61	1.8	అసైన్మెంట్	1.800	ఇతరులు	77	62	60	-	
19	74	1.28	అసైన్మెంట్	1.280	ఇతరులు	75	73	77	-	
20	76	2.14	పట్టా	0.870	రాయనియానాదయ్య (శేషయ్య)	79,80	75	77	-	
21				1.070	రాయనిబుజ్జమ్మ (యానాదయ్య)	79,81	75	77	-	
22				0.200	ఇతరులు	79,82	75	77	-	
23	98	1.26	అసైన్మెంట్	1.26	ఇతరులు	రావూరు	99	97	160	
24	115	2.66	పట్టా	0.140	చీకుర్తిపద్మావతి (బాలయ్య)	117,116	114	112	118	
25				1.210	ఎందేటివెంకట శేషయ్య (మల్లయ్య)	117,116	114	112	118	
26				0.140	మారెబోయిన వెంకటేశ్వర్లు (బలరామయ్య)	117,116	114	112	118	
27				1.070	ఇతరులు	117 116	114	112	118	
28	123	5.60	అసైన్మెంట్	5.60	నక్కలశారద	124,125	245	చీ122	127	
29	125-1	0.74	పట్టా	0.040	మోదేపల్లి కోటేశ్వర రావు(చిన కొండయ్య)	126,135	123	122	124	
30				0.060	మోదేపల్లిహరిబాబు (చిన కొండయ్య)	126,135	123	122	124	
31				0.640	ఇతరులు	126,135	123	122	124	
32	125-2	0.8	పట్టా	0.050	నక్కలమురళి (రామయ్య)	126,135	123	122	124	
33				0.750	ఇతరులు	126,135	123	122	124	
34	125-3	2.75	పట్టా	0.250	నక్కలశారద (హరిబాబు)	126,135	123	122	124	
35				0.290	నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	126,135	123	122	124	
36				0.250	పొంతంబాలాజీ (సుబ్బారావు)	126,135	123	122	124	
37				1.760	ఇతరులు	126,135	123	122	124	
38	127	2.81	పట్టా	0.730	నక్కలశోభన్ బాబు (ఆదెయ్య)	126	207,245	123,122	128	
39				2.080	ఇతరులు	126	207,245	123,122	128	
40	140-1	0.8	పట్టా	0.06	ఇతరులు	141	121	117,118	138	
41	158-1	0.52	అసైన్మెంట్	0.52	ఇతరులు	168,159	157	155	168,170	
42	178-1	0.5	పట్టా	0.02	ఇతరులు	canal	canal	136	184	
43	201-1	1.83	అసైన్మెంట్	1.83	ఇతరులు	607,608	199,200	198,611	606	
44	201-2	2.3		2.3	ఇతరులు	607,608	199,200	198,611	606	
45	201-3	2.19		2.19	ఇతరులు	607	200	198	-	
46	201-4	0.5		0.5	ఇతరులు	607,608	199,200	198,611	606	
47	201-5	0.5		0.5	ఇతరులు	607,608	199,200	198,611	606	
48	201-6	0.5		0.50	తోడేటినరసమ్మ (వెంకటస్వామి)	607	200	198	-	
49	201-7	0.36		0.36	తోడేటివెంకట రమణమ్మ (క్రిష్ణయ్య)	607	200	198	-	
50	201-8	0.5		0.5	ఇతరులు	607,608	199,200	198,611	606	
51	201-9	0.3		0.3	ఇతరులు	607,608	199,200	198,611	606	
52	201-10	0.5		0.5	ఇతరులు	607,608	199,200	198,611	606	
53	201-11	1.46		1.46	ఇతరులు	607,608	199,200	198,611	606	
54	201-12	0.35		0.35	ఇతరులు	607,608	199,200	198,611	606	
55	201-13	1.97		1.97	ఇతరులు	607,608	199,200	198,611	606	
56	206	1.18	అసైన్మెంట్	1.18	ఇతరులు	205	207	185	204	
57	208	1.25	పట్టా	0.310	రాయనియానాదయ్య (శేషయ్య)	-	209,241	245	207	
58				0.310	రాయనిపాపారావు (శేషయ్య)	-	210,241	245	207	
59				0.420	మారెబోయిన శ్రీనివాసులు (మాలకొండయ్య)	-	211,241	245	207	
60				0.210	ఇతరులు	-	212,241	245	207	
61	210	0.25	అసైన్మెంట్	0.25	ఇతరులు	211	240	209	211,240	
62	212	7.02	పట్టా	1.760	దేవండ్లచెన్నమ్మ (వెంకట్రామయ్య)	213,214	240,221	207,211	215	
63				0.530	రాయనియానాది (పెద సుబ్బయ్య)	213,215	240,222	208,211	216	
64				1.280	మాచంవెంకట్రావు (వెంకయ్య)	213,216	240,223	209,211	217	
65				2.230	మాచంచిన్నయ్య (వెంకయ్య)	213,217	240,224	210,211	218	
66				1.060	మొగిలిసుబ్బులమ్మ (వెంకయ్య)	213,218	240,225	211,211	219	
67				0.160	కామంచినిర్మల (సుబ్బారావు)	213,219	240,226	212,211	220	
68	213	0.47	అసైన్మెంట్	0.47	ఇతరులు	214	212	212	215	
69	216	5.02	అసైన్మెంట్	5.02	రాయనియానాదయ్య	207	217	215	606	
70	243	1.12	అసైన్మెంట్	1.12	తోడేటిచిన కొండయ్య (రమణయ్య)	244	252	250	242	
71					ఇతరులు	244	252	250	242	
72	244	3.26	అసైన్మెంట్	3.26	ఎందేటివెంకట శేషయ్య	245,246	243,245 248	2,47,248	242	
73	248	3.92	అసైన్మెంట్	3.92	తెలికేపల్లిరాజగోపాల్ (వీరరాఘవయ్య)	244	249	295		
74	253	1.57	అసైన్మెంట్	1.57	మారెబోయినరమణయ్య (పోలయ్య)	252	254	251	241	
75	256	0.54	అసైన్మెంట్	0.54	ఇతరులు	255	258	257	234	
76	264	0.69	అసైన్మెంట్	0.69	ఇతరులు	261	265	263	234	
77	270	3.4	పట్టా	3.4	చేవూరుదేవయ్య (తోటయ్య)	273	560	553	269	
78					చేవూరిచిన కొండయ్య (మునలయ్య)	273	560	553	269	
79					చేవూరుదానమ్మ (కొండయ్య)	273	560	553	269	
80					చెవురురమణమ్మ (కొండయ్య)	273	560	553	269	
81	273	7.13	అసైన్మెంట్	7.13	పెనుబర్తికోటిలింగం (పాపాచారి)	278	270	272	269	
82					ఏల్లపల్లివెంకటేశ్వర్లు (అంకయ్య)	278	270	272	269	
83					ఏల్లపల్లివెంకట క్రిష్ణ (అంకయ్య)	278	270	272	269	
84					ఇతరులు	278	270	272	269	
85	282-2	4.54	పట్టా	0.43	ఇతరులు	281	241	280	278	
86	284	3	పట్టా	3.000	తోడేటిపెద్దకొండయ్య (రామస్వామి)	285	258,283	282	257	
87	287-2	1.04	అసైన్మెంట్	1.04	పేరంవినాయకుడు (రామలింగయ్య)	288	286	200	251	
88	296	0.97	అసైన్మెంట్	0.49	ముదసలవెంకయ్య (నాయుడు)	298	297	305	295	
89				0.48	ఇతరులు	298	297	305	295	
90	298	1.94	అసైన్మెంట్	1.940	మారుబోయిన నారాయణమ్మ (రమణయ్య)	245	247,296	299	246	
91					పోటురిఅంకయ్య (రమణయ్య)	245	247, 296	299	246	
92					పొట్లూరిచిన్న వెంకయ్య (రోశయ్య)	245	247	299	246	
93					పొట్లూరిబాలయ్య (రామాంజనేయులు)	245	247	299	246	
94					పొట్లూరివెంకట సుబ్బయ్య (మరమ్మ)	245	247	299	246	
95					పొట్లూరిసీనయ్య (గురవయ్య)	245	247	299	246	
96	307	1.48	అసైన్మెంట్	0.740	ఇతరులు	245	247	299	246	
97				0.740	తోడేటిపెద్దకొండయ్య (రామస్వామి)	304	306	309	305	
98	308	3.18	పట్టా	3.180	ఇతరులు	303	310,309	352	-	
99	309-1	3.04	పట్టా	1.000	నక్కలశేషయ్య (సుబ్బారావు)	303,308	312,306	316	307,302	
100				0.390	ఇతరులు	303,308	312,306	316	307,302	
101	309-2			1.650	ఇతరులు	303,308	312,306	316	307,302	
102	312	4.12	పట్టా	4.120	ఇతరులు	309	311	310	306,313	
103	333	8.56	పట్టా	0.6	ఇతరులు	331	281	335	283	
104	336-2	2.25	పట్టా	0.88	ఇతరులు	334	336	canal	339	
105	341	1.67	పట్టా	1.67	ఇతరులు	278,279	343	340,342	272,273	
106	342	1.39	పట్టా	1.39	ఇతరులు	340,341	343,348	340	341, 343	
107	351	3.72	పట్టా	0.370	పల్లెపెదమాల్యు	337	543 (చలమయ్య)	352	346 ,350	
108				3.350	ఇతరులు	337	543	352	346,350	
109	353	5.36	అసైన్మెంట్	4.76	నూతలపాటికృష్ణమూర్తి (వెంకటసుబ్బయ్య)	337	543	352	350	
110	356	3.56	పట్టా	0.500	అలూరిసుబ్బారావు (వెంకయ్య)	357	501	357,358	355	
111				0.250	పున్నేపల్లికోటయ్య (కొండయ్య)	357	501	357,358	355	
112				0.250	పున్నేపల్లిలింగయ్య (కొండయ్య)	357	501	357,358	355	
113				0.550	ఇతరులు	357	501	357,358	355	
114				0.260	ఇతరులు	357	501	357,358	355	
115				0.600	ఇతరులు	357	501	357,358	355	
116				0.560	ఇతరులు	357	501	357,358	355	
117				0.600	ఇతరులు	357	501	357,358	355	
118	358-3	2.65	అసైన్మెంట్	0.82	గుంటిరమాదేవి (మాలకొండయ్య)	360	501	472	356	
119				1.83	ఇతరులు	360	501	472	356	
120	364	0.91	అసైన్మెంట్	0.91	ఇతరులు	487	363	359	365	
121	369	8.49	పట్టా	0.02	ఇతరులు	370	369	canal	canal	
122	384	5.53	పట్టా	0.19	ఇతరులు	canal	canal	368	383	
123	398	4.76	పట్టా	0.530	నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	399	405	404,400	397	
124				0.370	నక్కలశోభన్ బాబు (ఆదెయ్య)	399	405	404,400	397	
125				0.010	నక్కలసుధాకర్ (ఆదెయ్య)	399	405	404,400	397	
126				0.110	పందిళ్ళప్రభాకర్ రావు (పెద కోటయ్య)	399	405	404,400	397	
127				0.140	పందిళ్ళఆదిలక్ష్మి (బాలకోటయ్య)	399	405	404,400	397	
128				0.460	ఇతరులు	399	405	404,400	397	
129	402	0.96	అసైన్మెంట్	0.96	ఇతరులు	401	చెన్నాయ పాలెం	చెన్నాయ పాలెం	చెన్నాయ పాలెం	
130	403-1	2.82	అసైన్మెంట్	2.82	ఇతరులు	404,401	415	చెన్నయ పాలెం	410,409	
131	403-3				నక్కలపెంచలమ్మ (వెంకట సుబ్బయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
132	403-4				నక్కల తిరుపతమ్మ (రమణయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
133	403-5				నక్కలలక్ష్మి(వెంకటేశ్వర్లు)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
134	403-6				నక్కలరమణమ్మ (రాములు)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
135	403-7				దాసరిరమణమ్మ (తిరుపాలు)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
136	403-8				చికుర్తిపద్మ (కోటేశ్వరరావు)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
137	403-9				నక్కలపేరమ్మ (రమణయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
138	403-10				నక్కలమాలకొండమ్మ (వెంకటేశ్వర్లు)	404,401	415	చెన్నయ పాలెం	410 409	
139	403-11				మల్లికొండయ్య (కొండయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
140	403-12				మల్లిమలకోనమ్మ (రమణయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
141	403-13				మల్లిమలకోనమ్మ (రమణయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
142	403-14				గవనగొట్టురాయనమ్మ (పోలయ్య)	404,401	415	చెన్నయ పాలెం	410,409	
143	407	3.03	పట్టా	1.300	నక్కలశారద(హరిబాబు)	406	408	409	405	
144				0.300	నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	406	408	409	405	
145				0.260	ఇతరులు	406	408	409	405	
146				0.500	దేవళ్లకొండయ్య (దేవళ్ల)	406	408	409	405	
147				0.170	ఇతరులు	406	408	409	405	
148				0.500	ఇతరులు	406	408	409	405	
149	408	3.74	పట్టా	0.470	నక్కల వెంకటేశ్వర్లు (ఆదెయ్య)	407,409 410	395,394	411	405	
150				0.930	నక్కలశ్రీనివాసులు (రమణయ్య)	407,409 410	395,394	411	405	
151				0.240	నక్కలశోభన్ బాబు (ఆదెయ్య)	407,409 410	395,394	411	405	
152				0.930	ఇతరులు	407,409 410	395,394	411	405	
153				0.930	ఇతరులు	407,409 410	395,394	411	405	
154				0.240	ఇతరులు	407,409 410	395,394	411	405	
155	409	4.00	అసైన్మెంట్	4.00	నక్కలక్రిష్ణ(రమణయ్య)	407,409 410	395,394	411	405	
156	410	6.26	పట్టా	0.380	నక్కలవెంకటేశ్వర్లు (ఆదెయ్య)	409	412,414	403	408 411	
157				0.780	నక్కలచిరంజీవి (రమణయ్య)	410	413,414	404	409 411	
158				0.780	నక్కలహరనాథ్ (రమణయ్య)	411	414,414	405	410 411	
159				1.590	దాసరిరమణమ్మ (తిరుపాలు)	412	415,414	406	411 411	
160				0.370	నక్కలశోభన్ బాబు (ఆదెయ్య)	413	416 414	407	412 411	
161				0.740	ఇతరులు	414	417 414	408	413 411	
162				0.030	ఇతరులు	415	418 414	409	414 411	
163				1.590	ఇతరులు	416	419 414	410	415 411	
164	411	4.92	పట్టా	0.980	మారుబోయిన రామయ్య (ఆదెయ్య)	-	375	410 412	394 393	
165				0.990	చీకుర్తిపద్మావతి (బాలయ్య)	-	375	410 412	394 393	
166				0.740	ఎందేటిరమేష్ బాబు (మల్లయ్య)	-	375	410 412	394 393	
167				0.620	మారెబోయిన వెంకటేశ్వర్లు (బలరామయ్య)	-	375	410 412	394 393	
168				1.590	ఇతరులు	-	375	410 412	394 393	
169	412	2.93	పట్టా	0.500	నక్కలశోభన్ బాబు (ఆదెయ్య)	411	413	410, 414	375	
170				0.490	కమతం మల్లికార్జునరావు (శ్రీనివాసులు)	411	413	410,414	375	
171				0.490	కమతంకుమారస్వామి (శ్రీనివాసులు)	411	413	410,414	375	
172				0.490	కమతంవెంకటప్రసాద్ (శ్రీనివాసులు)	411	413	410,414	375	
173				0.960	ఇతరులు	411	413	410,414	375	
174	413	3.02	పట్టా	0.520	నక్కలక్రిష్ణ (రమణయ్య)	375,412	417	414	475	
175				1.000	నక్కలహరికృష్ణ (భాస్కరరావు)	375,412	417	414	475	
176				0.500	నక్కలవేణుగోపాల్ (రమణయ్య)	375,412	417	414	475	

(మిగతా 7వ పేజీలో...)

చూపంతా లోక్‌సభపైనే...

అన్ని కులాల్లోనూ ఆదరణే లక్ష్యం రూటు మారుస్తున్న బీజేపీ

అద్దం పట్టిన సీఎంల ఎంపిక
గిరిజన, ఓబీసీ నేతలకు అవకాశం
లోక్‌సభ ఎన్నికల దృష్టితో నిర్ణయాలు





తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడింటిని తన ఖాతాలో వేసుకున్న బీజేపీ, వాటి ముఖ్యమంత్రులను ఎంపిక చేసిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయంలో కుల సమీకరణాలకు పెద్దపీట వేసిన తీరు ఆసక్తికరమైన రాజకీయ చర్చకు తెర తీసింది. ఈ విషయంలో బీజేపీ ఆచితూచి, అన్ని అంశాలనూ లోతుగా వడపోసి మరీ వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఇందుకోసం ఏకంగా వారం రోజులకు పైగా మేధోమథనం చేయడం విశేషం! దాని ఫలితాలు సీఎంల ఎంపికలో కొట్టొచ్చినట్టుగానే కన్పించాయి. గిరిజన ప్రాబల్య ఛత్తీస్‌గఢ్‌లో గిరిజన నేతను, ఓబీసీలు గణనీయంగా ఉన్న మధ్యప్రదేశ్‌లో అదే సామాజిక వర్గ నాయకున్ని ఎంపిక చేసి చతురత ప్రదర్శించింది. రాజస్తాన్‌లో బ్రాహ్మణ నేతకు అవకాశమిచ్చింది. సీఎంల ఎంపిక కసరత్తు పూర్తిగా రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్నట్టుగా స్పష్టమవుతోంది. అగ్రవర్ణ పార్టీగా తనకున్న ముద్రను చెరిపేసుకునే క్రమంలో రాష్ట్రపతిగా ఎస్సీని, అనంతరం ఎస్టీని ఎంపిక చేసిన కమలం పార్టీ, సీఎంల ఎంపికలోనూ అదే పోకడ కనబరిచింది. ఆ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో దిగ్గజాల వంటి నేతలను కూడా ఎలాంటి శషభిషలూ లేకుండా పక్కన పెట్టడం విశేషం! మధ్యప్రదేశ్‌లో సీఎంగా పార్టీని విజయ తీరాలకు చేర్చిన శివరాజ్‌సింగ్ చౌహాన్ అంతటి సీనియర్ మోస్ట్ నాయకునికి మరో చాన్సివ్వలేదు. రాజస్తాన్, ఛత్తీస్‌ల్లో పలుమార్లు సీఎంలుగా చేసిన వసుంధరా రాజె సింధియా, రమణ్‌సింగ్ పేర్లనైతే పరిశీలించనే లేదని తేటతెల్లమైంది. అగ్రవర్ణ ముద్రను వదిలించుకుని అందరి పార్టీగా మారే దిశగా కొన్నేళ్లుగా బీజేపీ చేస్తున్న ప్రయత్నాలకు సీఎంల ఎంపిక మరోసారి అద్దం పట్టిందని చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్త కులగణనను ప్రధానాంశంగా చేసుకునేందుకు కాంగ్రెస్, జేడీ(యూ) వంటి విపక్షాలు సిద్ధమవుతున్న నేపథ్యంలో దానికి గట్టిగా చెక్ పెట్టే దిశగా కమలనాథులు చేస్తున్న ప్రయత్నాలు కూడా తాజా నిర్ణయాల్లో ప్రతిఫలించాయి.

మధ్యప్రదేశ్‌లో 'బీసీ' రూటు...

మధ్యప్రదేశ్‌లో సీఎంగా పూర్తి ఆరెస్సెస్ నేపథ్యమున్న ఓబీసీ నేత మోహన్ యాదవ్ ఎంపిక కూడా బీజేపీ ప్రాథమ్యాలకే అద్దం పట్టింది. ఇది సరిహద్దు రాష్ట్రమైన యూపీతో పాటు బిహార్లోనూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బాగా కలిసొస్తుందని పార్టీ భావిస్తోంది. అక్కడి ప్రధాన పార్టీలైన సమాజ్‌వాదీ, ఆర్జేడీల సారథ్యం యాదవ్‌ల చేతుల్లోనే ఉండటం తెలిసిందే. పైగా 80 లోక్‌సభ స్థానాలున్న యూపీలో మరోసారి క్లీన్‌స్వీప్ చేయడం, 40 సీట్లు బిహార్లోనూ భారీగా సీట్లు నెగ్గడం బీజేపీకి చాలా కీలకం. ఈ నేపథ్యంలో అక్కడ సంఖ్యాధికులైన యాదవులను ఆకట్టుకునేందుకు కూడా ఓబీసీ సీఎం ఎంపిక ఉపయోగపడుతుందన్నది బీజేపీ అంచనా. ఎందుకంటే ఏకంగా 120 లోక్‌సభ స్థానాలున్న యూపీ, బిహార్లలో ఓబీసీల ఓట్లు అతి కీలకం. వారిలోనూ యాదవులు యూపీలో దాదాపుగా 10 శాతం, బిహార్లో ఏకంగా 14 శాతమున్నారు. ఇక దళితుడైన జగదీశ్ దేవ్డా, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రాజేంద్ర శుక్లాలను ఉప ముఖ్యమంత్రులను చేయడం యూపీలోనూ బాగా కలిసొస్తుందని బీజేపీ నమ్ముతోంది. ఉత్తరాది అంతటా రాజకీయంగా గట్టి ప్రభావం చూపే రాజ్‌పుత్ సామాజిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకుని నరేంద్రసింగ్ తోమర్‌ను స్పీకర్‌గా ఎంచుకుంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఛత్తీస్‌గఢ్‌లో 'గిరిజన' జపం

గిరిజన రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రాబల్యం సహజంగానే ఎక్కువ. ఇక్కడ గిరిజన జనాభా ఏకంగా 32 శాతం! దాంతో గిరిజన ఎమ్మెల్యే విష్ణుదేవ్ సాయ్‌ని ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంచుకుంది. ఓబీసీ నేతకు చాన్సివ్వాలన్న ప్రతిపాదన కూడా ఒక దశలో తెరపైకి వచ్చినా అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజన ప్రాబల్య ప్రాంతాలైన సర్గుజా, బస్తర్‌ఱ గుండుగుత్తగా బీజేపీకే జైకొట్టిన నేపథ్యంలో ఆ సామాజిక వర్గంవైపే మొగ్గినట్టు సమాచారం. ఆ ప్రాంతాల్లోని 26 ఎస్టీ ఎమ్మెల్యే స్థానాల్లో బీజేపీ ఏకంగా 22 సీట్లు నెగ్గింది. ఈ నేపథ్యంలో సాయ్ ఎంపిక దేశవ్యాప్తంగా గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో కలిసొస్తుందని భావిస్తోంది. సరిహద్దు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్‌లో 22 శాతం, జార్ఖండ్‌లో 26 శాతం గిరిజన జనాభా ఉండటం తెలిసిందే. ఇక రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్వరాష్ట్రమైన ఒడిశాలోనూ 23 శాతం గిరిజనులున్నారు. ఈ మూడు రాష్ట్రాల్లో 20 ఎస్టీ లోక్‌సభ స్థానాలున్నాయి. మరో 10 స్థానాల్లోనూ గిరిజన ఓట్లు కీలకంగా ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకునే సాయ్ ఎంపిక జరిగినట్టు కనిపిస్తోంది.

రాజస్తాన్‌లో కుల సమతౌల్యం...

రాజస్తాన్‌లో తొలిసారి ఎమ్మెల్యే అయిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన భజన్‌లాల్ శర్మకు సీఎంగా జాక్‌పాట్ దక్కడం కూడా బీజేపీ కుల సమీకరణల వ్యూహంలో భాగమేనంటున్నారు. నిజానికి రాజస్తాన్‌లో 7 శాతం దాకా ఉన్న బ్రాహ్మణ జనాభా రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేయదు. కానీ శర్మ ఎంపిక వెనక ఆంతర్యం రాజస్తాన్‌తో పాటు సరిహద్దు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, హరియాణాల్లో గణనీయంగా ఉన్న బ్రాహ్మణ వర్గాలను ఆకట్టుకోవడంగా కనిపిస్తోంది. బ్రాహ్మణులు హరియాణాలో 12 శాతం, యూపీలో 10 శాతానికి పైగా ఉంటారు. అదే సమయంలో మిగతా సామాజిక వర్గాలను దృష్టిలో ఉంచుకుంటూ రాచ కుటుంబీకురాలైన దియా కుమారి, దళిత నేత ప్రేమ్‌చంద్ బైర్వాలను ఉప ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసింది. రాష్ట్రంలో శర్మ, మధ్యప్రదేశ్‌లో డిప్యూటీ సీఎంగా శుక్లా ఎంపిక ఉత్తరాది అంతటా బీజేపీకి పెట్టని కోటగా నిలుస్తూ వస్తున్న అగ్ర వర్ణ ఓటర్లను మరింత ఆకట్టుకునే ప్రయత్నాల్లో భాగంగా కన్పిస్తోంది.



లాడ్లి లక్ష్మీ పథకం లబ్ధిదారులను ఓదారుస్తున్న మాజీ సీఎం శివరాజ్ సింగ్

ఆశించడం కంటే చనిపోవడం మేలు

మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్

భోపాల్: సీఎం పదవి నుంచి దిగిపోయినవేళ మధ్యప్రదేశ్ బీజేపీ నేత శివరాజ్ సింగ్ చౌహాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎంగా మోహన్ యాదవ్ బుధవారం బాధ్యతలు చేపట్టనుండగా, మంగళవారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ వెళ్లి తనకు ఏదో ఒక పదవి కావాలని అధిష్టానాన్ని కోరుకోవడం కంటే చనిపోవడం మేలని పేర్కొన్నారు. అలా తాను అడగలేనని చెప్పారు. తన ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను కొత్త సీఎం కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆయనకు తన మద్దతు ఉంటుందని చెప్పారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి బాధ్యతలు అప్పగించినా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న మహిళా కార్యకర్తలు కొందరు కంటనీరు పెట్టుకోవడం, శివరాజ్‌సింగ్ భావోద్వేగానికి గురైనట్లుగా ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్రానికి నాలుగు పర్యాయాలు సీఎంగా పనిచేశారు. ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.



ఉగ్రదాడిలో దెబ్బతిన్న పోలీస్ స్టేషన్ లోపలి భాగం

పాక్ ఆర్మీ పోస్ట్‌పై ఆత్మాహుతి దాడి

23 మంది సైనికులు మృతి

పెషావర్: పాకిస్తాన్‌లో తాలిబన్ ఉగ్రమూకలు రెచ్చిపోయాయి. ఆర్మీ పోస్టుపై వెంటవెంటనే జరిపిన ఆత్మాహుతి దాడుల్లో 23 మంది సైనికులు మృతి చెందారు. ఈ ఘటన ఖైబర్ పంఖ్తున్వా ప్రావిన్స్‌లోని డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలో చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం దారాబన్ ఏరియాలోని ఆర్మీ కార్యాలయంలోకి కొందరు ఉగ్రవాదులు చొచ్చుకు వచ్చేందుకు ప్రయత్నించారు. ఆర్మీ వారి ప్రయత్నాలను తిప్పికొట్టింది. కొద్దిసేపటి తర్వాత ఉగ్రవాదులు పేలుడు పదార్థాలు నింపిన ట్రక్కుతో వేగంగా వచ్చి గేటును ఢీకొట్టారు. అనంతరం మరోసారి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. రెండు దాడుల్లో ఆర్మీ కార్యాలయ భవనం కుప్పకూలింది. అనంతరం ఆర్మీకి, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కాల్పుల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సైన్యం ప్రకటించింది. ఈ ఘటనలో మొత్తం 23 మంది సైనికులు చనిపోగా మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా మారడంతో మృతుల సంఖ్య పెరగొచ్చని భావిస్తున్నట్లు ఆర్మీ ప్రతినిధి తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడులకు తమదే బాధ్యతంటూ తెహ్రీక్–ఇ– తాలిబన్ పాకిస్తాన్(టీటీపీ)అనుబంధంగా కొత్తగా ఏర్పడ్డ తెహ్రీక్–ఇ–జిహాద్ పాకిస్తాన్(టీజేపీ)ప్రకటించుకుంది. ఇలా ఉండగా, ఇదే జిల్లాలోని దారాజిందా, కులాచి ప్రాంతాల్లో సైన్యం జరిపిన దాడుల్లో 21 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ఆర్మీ తెలిపింది. ఇద్దరు సైనికులు కూడా చనిపోయినట్లు పేర్కొంది.

సీబీఎస్‌ఈ పరీక్షల తేదీలు ఖరారు

న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) మంగళవారం 10, 12వ తరగతుల పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15వ తేదీ నుంచి 10, 12వ తరగతుల పరీక్షలు మొదలవుతాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 13న, 12వ తేదీ పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీన ముగియనున్నాయి. ప్రతి రెండు సబ్జెక్టులకు మధ్య సరిపోను విరామం ఉండేలా చూడటంతోపాటు, జేఈఈ వంటి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని 12వ తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రూపొందించామని పరీక్షల కంట్రోలర్ సన్యం భరద్వాజ్ తెలిపారు.

చరిత్ర తెలియక ఊరకే తిరగరాస్తున్నారు

నెహ్రూపై అమిత్ షా విమర్శలకు రాహుల్ కౌంటర్




న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ)బిల్లు, జమ్మూకశ్మీర్ రిజర్వేషన్(సవరణ)బిల్లులపై చర్చ సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపణలు గుప్పించడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. '' జమ్మూకశ్మీర్‌లోకి పూర్తిగా భారత బలగాలు వెళ్లేలోపే కాల్పుల విరమణకు నెహ్రూ ఆదేశాలిచ్చారు. అనవసరంగా కశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకెళ్లారు. నెహ్రూ చారిత్రక తప్పిదాల కారణంగానే కశ్మీర్ సమస్య అపరిష్కృతంగా తయారై అక్కడి ప్రజలు కష్టాలపాలయ్యారు'' అని సోమవారం రాజ్యసభలో ఆరోపణలుచేయడం తెల్సిందే. దీనిపై మంగళవారం రాహుల్ పార్లమెంట్ ప్రాంగణంలో ఘాటుగా స్పందించారు. '' పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఈ దేశం కోసం తన జీవితం మొత్తాన్నీ ధారపోశారు. స్వాతంత్ర్య పోరాటంలో చాలా సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. ఇంకా ఇలాంటి చరిత్ర అంతా అమిత్ షాకు తెలీదనుకుంటా. అందుకే పదేపదే చరిత్రను తిరగరాస్తున్నారు. ఇదంతా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే. కుల గణన వంటి సమస్యల సంగతేంటి? అసలు ప్రజాధనం ఎవరి చేతుల్లోకి వెళ్తోంది?. ఈ అంశాలను బీజేపీ అస్సలు చర్చకు స్వీకరించదు. భయంతో పారిపోతోంది. బీసీలను పట్టించుకోవట్లేదు' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

ఓబీసీల ప్రాధాన్యం పెరగాలి

గిరిజన వ్యక్తిని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా, ఓబీసీ నేతను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బీజేపీ ప్రకటించిందికదా ? అన్న మీడియా ప్రశ్నకు రాహుల్ బదులిచ్చారు. ''మేం కూడా ఛత్తీస్‌గఢ్‌లో ఓబీసీ నేతను ముఖ్యమంత్రిని చేశాం. వాళ్లు కూడా మధ్యప్రదేశ్‌లో ఓబీసీ నేతను సీఎంగానే చేశారు. బీసీలకు ఒకే ఒక్క కీలక పదవి ఇస్తే సరిపోదు. ఇక్కడ పదవి ముఖ్యం కాదు. మరింత మంది ఓబీసీలకు ప్రాధాన్యత దక్కాలి. వారి ప్రాతినిధ్యం మరింత పెరగాలి. మోదీ సర్కార్ ప్రధానాంశాలను పక్కనబెట్టి ప్రజల దృష్టికి మరల్చుతోంది'' అని రాహుల్ ఆరోపించారు.

గణతంత్ర వేడుకలకు బైడెన్ రావడం లేదు



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత పర్యటన వాయిదా పడినట్లు తెలుస్తోంది. జనవరిలో ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ఆయన భారత్ రావడం లేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గణతంత్ర వేడుకలప్పుడే క్వాడ్ సమిట్ కూడా జరపాలని భారత్ భావించినా, దాన్ని తర్వాత నిర్వహించాలని తాజాగా నిర్ణయానికొచ్చింది. ఇదే పర్యటన వాయిదాకు కారణమని సమాచారం.

తొలిసారే సీఎం పదవి

రాజస్తాన్‌లో భజన్‌లాల్ శర్మకు జాక్‌పాట్
డిప్యూటీ సీఎంలుగా దియా కుమారి, ప్రేమ్‌చంద్ బైర్వా



జైపూర్: మధ్యప్రదేశ్‌లో రేస్‌లోలేని వ్యక్తిని ముఖ్యమంత్రిగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచిన బీజేపీ అధిష్టానం మరోసారి అలాంటి అనూహ్య నిర్ణయమే తీసుకుంది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మను రాజస్తాన్ నూతన ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నట్లు బీజేపీ మంగళవారం ప్రకటించింది. దీంతో ఇటీవల బీజేపీ విజయబావుటా ఎగరేసిన మూడు రాష్ట్రాలు.. ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో కొత్త ముఖాలే సీఎం పీఠంపై కనిపించనున్నాయి. మంగళవారం జైపూర్‌లో 115 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సమావేశమై భజన్‌లాల్‌ను తమ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ భేటీకి బీజేపీ అధిష్టానం తరఫున పార్టీ సీనియర్ నేతలు రాజ్‌నాథ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. సమావేశం తర్వాత భజనలాల్ వెంటనే రాష్ట్ర గవర్నర్ కల్‌రాజ్ మిశ్రాను కలిశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటుచేయాల్సిందిగా భజన్‌లాల్‌కు గవర్నర్ ఆహ్వానం పలికారు. పదవుల్లో కులాల సమతుల్యం పాటిస్తూ బ్రాహ్మణ వర్గానికి చెందిన భజన్‌లాల్‌ను సీఎంగా, రాచరిక వారసురాలైన మహిళా ఎమ్మెల్యే దియా కుమారిని డిప్యూటీ సీఎంగా, దళిత నేత ప్రేమ్‌చంద్ బైర్వాలను డిప్యూటీ సీఎంగా, సింధ్ వర్గానికి చెందిన వాసుదేవ్ దేవ్నానీని స్పీకర్‌గా ఎంపికచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి మరణంతో వాయిదాపడిన కరణ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో జనవరి 5న పోలింగ్ జరగనుంది

నేడు మోహన్‌కు పట్టం

భోపాల్: మధ్యప్రదేశ్ సీఎంగా మోహన్ యాదవ్ బుధవారం ప్రమాణం చేయనున్నారు. కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నడ్డా, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, ముఖ్య నేతలు హాజరవుతారు.

సంస్థాగతం నుంచి సీఎం దాకా...

భజన్‌లాల్ చాలా సంవత్సరాలుగా బీజేపీ పార్టీలో సంస్థాగత పదవుల్లోనే కొనసాగారు. మొట్టమొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. వెనువెంటనే ఆయన్ను సీఎం పదవి వరించడం విశేషం. భరత్‌పూర్ జిల్లాకు చెందిన 56 ఏళ్ల భజన్‌లాల్.. సంగనేర్ నియోజకవర్గం నుంచి 48,000కుపైగా భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిపై ఘన విజయం సాధించారు. గతంలో ఈయనకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్)తో మంచి అనుబంధం ఉంది. విద్యార్థి దశలో రాజనీతి శాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశారు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

కాంగ్రెస్ ఉండగా మనీ హేస్ట్ ఎందుకు?


ప్రధాని మోదీ ఎద్దేవా

న్యూఢిల్లీ: జార్ఖండ్‌లో కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూకు చెందిన ప్రదేశాల్లో ఐటీ సోదాల్లో వందల కోట్ల నగదు బయటపడిందన్న కథనాల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కుపెట్టారు. ఇందుకు తన సామాజిక మాధ్యమ ఖాతా 'ఎక్స్'ను వేదికగా చేసుకున్నారు. బ్యాంకుల దోపిడీ కథతో ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన వెబ్ సిరీస్ 'మనీ హేస్ట్'ను ఇటీవల బయటపడిన రూ.351 కోట్ల ఉదంతంతో పోలుస్తూ కాంగ్రెస్‌ను విమర్శించారు. '' దేశంలో కాంగ్రెస్ ఉండగా మళ్లీ మనీ హేస్ట్ అవసరమా ?. 70 ఏళ్లుగా కాంగ్రెస్ దోపిడీ(హేస్ట్) జరుగుతోంది. ఇంకా కొనసాగుతోంది కూడా'' అని మోదీ 'ఎక్స్'లో ట్వీట్‌చేశారు. '' కాంగ్రెస్ ప్రాయోజిత మనీ హేస్ట్ '' అంటూ మనీ హేస్ట్ వెబ్ సిరీస్ టైటిల్ సాంగ్‌తో ఉన్న ఒక వీడియోను బీజేపీ తాజాగా ఎక్స్‌లో పోస్ట్‌చేసింది. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహూ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు కలసి దిగిన ఒక ఫొటోకు మనీ హేస్ట్ పాటను జతకలుపుతూ బీజేపీ విడుదలచేసిన ఆ వీడియోను మోదీ షేర్‌చేశారు. మోదీతోపాటు బీజేపీ నేతలూ కాంగ్రెస్‌పై విమర్శల ధాటి పెంచారు. ఈ మేరకు బీజేపీ నేతలు కిరెణ్ రిజిజు, సంగీత సింగ్‌దేవ్, రామేశ్వర్ తేలి, నిశిత్ ప్రామాణిక్ మీడియాతో మాట్లాడారు. 'అవినీతిపై ఉక్కుపాదం మోపుతూ మోదీ సర్కార్ చేస్తున్నయుద్ధం ధాటికి తట్టుకోలేకే విపక్షాలు 'ఇండియా' కూటమిగా ఒక్కతాటి మీదకొచ్చి నిల్చున్నాయి'' అని కేంద్ర మంత్రి కిరెణ్ రిజిజు వ్యాఖ్యానించారు. '' రూ.351 కోట్లు బట్టబయలైన కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహూ ప్రదేశం ఒక్కటే కాదు. ఇలాంటివి చాలా ఉన్నాయి. కాంగ్రెస్ నేతలపైనే కాదు బిహార్, పశ్చిమబెంగాల్, రాజస్తాన్, ఢిల్లీల్లోనూ విపక్ష పార్టీల నేతలపై చాలా అవినీతి కేసులున్నాయి. కాంగ్రెస్ నడుపుతున్న ఈ అవినీతి దుకాణాలన్నీ మూసేస్తాం. వీరిపై మోదీ సర్కార్ కఠిన చర్యలు తీసుకుంటుంది'' అని అన్నారు.

మీ మనీ హేస్ట్ సంగతేంటి: కాంగ్రెస్

కాంగ్రెస్ దోపిడీ అంటూ మోదీ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించింది. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీని ఉద్దేశిస్తూ.. ' ఆఫ్‌షోర్ ఫండ్ల ద్వారా భారీ లబ్ధి పొందిన తైవాన్ వ్యాపారి చాంగ్ చుంగ్ లింగ్‌తో గౌతమ్ అదానీకి ఉన్న సంబంధాలేంటి? ఆస్తిపాస్తులులేని గౌతమ్ అదానీ ఒక్కసారిగా ప్రపంచ కుబేరుడెలా అయ్యాడు? అదానీ గ్రూప్ అసాధారణ సంపద వృద్ధికి సాయపడిందెవరు?. మోదీజీ.. 1947 నుంచి దేశం ఎన్నడూ చూడని అతిపెద్ద మనీ హేస్ట్ గురించి మీరు వివరణ ఇవ్వాలని యావద్దేశం ఎదురుచూస్తోంది'' అంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

పటిష్ట ఏఐ నిబంధనలు



ప్రపంచవ్యాప్తంగా విస్తృతస్థాయిలో వినియోగంలోకి వచ్చిన కృత్రిమ మేధ(ఏఐ)పై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ఏఐ ఉగ్రవాదుల చేతిలో పడకుండా అంతర్జాతీయంగా పటిష్ట నిబంధనలు అవసరమని నొక్కిచెప్పారు. ఢిల్లీలో 'గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(జీపీఏఐ) ' సదస్సులో ప్రధాని ప్రసంగించారు. ''డీప్‌ఫేక్, సైబర్ సెక్యూరిటీ, డేటా చోరీలు పెచ్చరిల్లుతున్నందున ఏఐ పరిజ్ఞానం ఉగ్రవాదుల చేతికి చిక్కితే అత్యంత ప్రమాదకం. ఏఐతో పనిచేసే ఆయుధాలు ఉగ్రసంస్థల చేతికొస్తే ప్రపంచ భద్రతకే ప్రమాదం. దీన్ని అడ్డుకోవాలంటే ఏఐ సాంకేతికత నైతిక వినియోగంపై అంతర్జాతీయ ఉమ్మడి ప్రణాళిక అవసరం. దేశాలన్నీ సమష్టిగా పటిష్ట నిబంధనావళిని రూపొందించుకోవాలి'' అని పిలుపునిచ్చారు. ''దేశాల మధ్య అంతర్జాతీయ ఒప్పందాలున్నట్లే ఈ నూతన సాంకేతికత నైతిక వినియోగం విషయంలోనూ ప్రపంచస్థాయి మార్గదర్శకాలు, నిబంధనలు ఉండాలి. నిబంధనల చట్రాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తేవాలి. ఏఐ పరిజ్ఞానాన్ని సంతరించుకున్న పరికరాలు, ఆయుధాల పరిశోధన, అభివృద్ధి, పరీక్ష, తయారీలపై ప్రోటోకాల్‌ను అమల్లోకి తేవాలి. ఈ అంశంలో భారత్ తనవంతు బాధ్యత నెరవేర్చేందుకు సదా సిద్ధంగా ఉంది'' అని మోదీ ప్రకటించారు.

సియాచిన్‌లో 'నారీ పర్వం'

తొలి మహిళా వైద్యాధికారిగా కెప్టెన్ ఫాతిమా ఘనత

లేహ్/జమ్మూ: ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ క్షేత్రం సియాచిన్‌లో ప్రప్రథమ మహిళా వైద్యాధికారిగా కెప్టెన్ ఫాతిమా వసీమ్ రికార్డు సృష్టించనున్నారు. మొదటిసారిగా ఆపరేషనల్ పోస్టులో భారత ఆర్మీ ఈమెను నియమించింది. కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లోని సియాచిన్‌లో బాధ్యతలు చేపట్టనున్న రెండో వైద్యాధికారి ఫాతిమా అని భారత ఆర్మీకి చెందిన ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ మంగళవారం తెలిపింది. సైన్యంలో లింగసమానత్వం పెంచేందుకు తీసుకుంటున్న చర్యల్లో కెప్టెన్ ఫాతిమా నియామకం ఒకటని తెలిపింది. సియాచిన్ బ్యాటిల్ స్కూల్‌లో కఠోర శిక్షణ పొందిన ఆమె 15,200 అడుగుల ఎత్తులో ఉన్న సియాచిన్ పోస్టులో బాధ్యతలు చేపడతారని వివరించింది. అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితుల మధ్య ఈమె బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. కెప్టెన్ గీతికా కౌల్‌ను సియాచిన్‌లో మొదటి మహిళా వైద్యాధికారిగా నియమించినట్లు ఈ నెల మొదటి వారంలో ఆర్మీ ప్రకటించింది.

సంజయ్ రౌత్‌పై దేశద్రోహం కేసు

యావత్మాల్: శివసేన(బాల్‌ఠాక్రే)కు చెందిన 'సామ్నా' పత్రికలో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా కథనం రాసినందుకు ఎంపీ సంజయ్ రౌత్‌పై దేశద్రోహం కేసు నమోదైంది. యావత్మాల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నితిన్ భుటాడా ఫిర్యాదు మేరకు సామ్నా ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూడా అయిన రౌత్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు చెప్పారు. ఈ నెల 10న ప్రధాని మోదీపై ప్రచురితమైన కథనం అభ్యంతరకరంగా ఉందని భుటాడా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉమర్‌ఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం రౌత్‌పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు.

సీఈసీ, ఈసీల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన కీలకమైన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీలు) బిల్లు–2023ని కేంద్రం మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు బిల్లును తెచ్చామని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘ్వాల్ చెప్పారు. ''1991 నాటి చట్టంలో సీఈసీ, ఈసీల నియామక నిబంధనలు లేవు. తాజా బిల్లులో వాటిని పొందుపరిచాం. సీఈసీ, ఈసీ నియామకాలను ఇప్పటిదాకా ప్రభుత్వమే చేపట్టేది. ఇకపై వాటిని ప్రత్యేక కమిటీ చూసుకుంటుంది. వారి వేతనాలు తదితరాలను బిల్లులో పొందుపరిచాం. సీఈసీ, ఈసీలకు చట్టపరమైన రక్షణలను కల్పించాం'అని వివరించారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం

బిల్లులోని అంశాలు ఈసీ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బతీసేలా ఉన్నాయని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రధాని, ఆయన నామినేట్ చేసే సభ్యులు సీఈసీ, ఈసీలను నియమించడమంటే ఎన్నికల సంఘాన్ని నామమాత్రంగా మార్చడమేనని రణదీప్ సూర్జేవాలా (కాంగ్రెస్) అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక కమిటీలో చేర్చకపోవడమేమిటని ఆప్ సభ్యుడు రాఘవ్ చద్దా ప్రశ్నించారు. సీఈసీ, ఈసీల హోదాను కేబినెట్ సెక్రటరీ స్థాయికి కేంద్రం దిగజార్చిందని జవహర్ సర్కార్ (టీఎంసీ) మండిపడ్డారు. బీజేడీ, డీఎంకే సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

ఒమర్ విడాకుల పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ: వేరుగా ఉంటున్న భార్య నుంచి విడాకులు కోరుతూ నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా పెట్టుకున్న పిటిషన్ ఢిల్లీ హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. భార్య పాయల్ తన పట్ల క్రూరంగా వ్యవహరించారనేందుకు ఒమర్ ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారని జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జస్టిస్ వికాస్ మహాజన్‌ల ధర్మాసనం అభిప్రాయపడింది. ''క్రూరత్వ ఆరోపణలు అస్పష్టంగా ఉన్నాయని, ఆమోదయోగ్యం కాదని కుటుంబ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సరైందే. భార్య తన పట్ల శారీరకంగా, మానసికంగా క్రూరంగా వ్యవహరించినట్లు చూపడంలో పిటిషనర్‌విఫలమయ్యారు' అని పేర్కొంది.

2040 కల్లా చందమామపై భారత వ్యోమగామి: ఇస్రో

తిరువనంతపురం: 2040 ఏడాదికల్లా చంద్రుడిపై భారతీయ వ్యోమగామి అడుగుపెట్టేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు ఇస్రో చీఫ్ ఎస్.సోమనాథ్ మంగళవారం చెప్పారు. ''వ్యోమగాములుగా తీర్చిదిద్దేందుకు నలుగురు భారత వాయుసేన పైలట్లను ఎంపికచేశాం. వారికి శిక్షణలో కొనసాగుతోంది. వ్యోమగాములను ముందు లోయర్ ఎర్త్ ఆర్బిట్ (ఎల్‌ఈఓ)లోకి ప్రవేశపెట్టి సురక్షితంగా హిందూ మహాసముద్ర జలాల్లో దించుతాం'' అని వెల్లడించారు. ''గగన్‌యాన్ కోసం మనుషులు ప్రయాణించే హెచ్‌ఎల్‌వీఎం3 వ్యోమనౌక, క్రూ మాడ్యుల్ ఉండే ఆర్బిటల్ మాడ్యూల్, సర్వీస్ మాడ్యుల్, ప్రాణాధార వ్యవస్థలు కావాలి. ముందు మానవరహిత ప్రయోగాలను పూర్తిచేయాలి. ఒకే పోలికలు ఉండే రెండు మానవరహిత మిషన్‌లు(జీ1, జీ2), ఎయిర్ డ్రాప్ టెస్ట్, ప్యాడ్ అబార్ట్ టెస్ట్, టెస్ట్ వెహికల్ పరీక్ష తదితరాలను విజయవంతంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. చంద్రుడిని చేరాక సురక్షితంగా తిరిగొచ్చేందుకు వ్యోమగాములు ఉండే క్రూ మాడ్యుల్(సీఎం) తయారీ, అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తప్పించుకునే క్రూ ఎస్కేప్ సిస్టమ్(సీఈఎస్)లనూ అభివృద్ధిచేసుకోవాల్సి ఉంది'' అని సోమనాథ్ చెప్పారు.

గాజాపై ఆగని ఇజ్రాయెల్ దాడులు

రఫా: గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. సోమవారం రాత్రి, మంగళవారం జరిపిన వైమానిక దాడుల్లో రఫా, డెయిర్ అల్ బలాహ్‌ల్లో పలు నివాస భవనాలు నేలమట్టం కాగా, పదుల సంఖ్యలో జనం ప్రాణాలు కోల్పోయారు. రఫాలోని నాలుగు భవనాలపై జరిగిన దాడుల్లో ఏడుగురు చిన్నారులు, ఆరుగురు మహిళలు సహా 23 మంది చనిపోయారు. డెయిర్ అల్ బలాహ్‌లో జరిగిన దాడుల్లో 33 మంది మరణించారు. మఘాజి శరణార్థి శిబిరంపైనా దాడులు జరిగినట్లు చెబుతున్నారు. మరణాల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తర గాజాలోని కమాల్ అద్వాన్ ఆస్పత్రిలోని వారందరినీ ఇజ్రాయెల్ బలగాలు ఖాళీ చేయించినట్లు ఆరోగ్య శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. అనంతరం హమాస్ మిలిటెంట్ల కోసం ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలిపారు. ఆ ఆస్పత్రిలోని 65 మంది రోగుల్లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లోని 12 మంది చిన్నారులు, ఆరుగురు శిశువులు ఇంకుబేటర్లలో ఉన్నారన్నారు. వీరుకాకుండా మరో 3 వేల మంది అక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు ఐరాస తెలిపింది. ఇలా ఉండగా, గాజాలో హమాస్ మిలిటెంట్లతో పోరు మరికొన్ని వారాలపాటు కొనసాగుతుందని, ఆ ప్రాంతంలో సైనిక చర్య నెలలపాటు సాగవచ్చని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గల్లాంట్ చెప్పారు.

(...5వ పేజీ తరువాయి)

177				1.000	నక్కలకిషోర్ (మధాకర్)	375,412	417	414	475	
178				0.330	దాసరిశేషమ్మ (కోటయ్య)	410	416	415	412,413	
179				1.000	నక్కలశ్రీనివాసులు (వెంకయ్య)	410	416	415	412,413	
180				1.000	నక్కలవినోద్ కుమార్ (భాస్కరరావు)	410	416	415	412,413	
181				0.500	నక్కలశేషయ్య (సుబ్బారావు)	410	416	415	412,413	
182	414	6.00	పట్టా	0.270	నక్కలకోటేశ్వరరావు (సుబ్బారావు)	410	416	415	412, 413	
183				0.600	నక్కలశివయ్య (వెంకట సుబ్బయ్య)	410	416	415	412, 413	
184				0.600	నక్కలమల్లికార్జున (వెంకట సుబ్బయ్య)	410	416	415	412, 413	
185				0.600	నక్కలరామకృష్ణ (వెంకట సుబ్బయ్య)	410	416	415	412, 413	
186				1.000	నక్కలసింహాద్రి (మధాకర్)	410	416	415	412, 413	
187				0.100	ఇతరులు	410	416	415	412, 413	
188	415	2.12	అసైన్మెంట్	0.180	నక్కలపద్మావతి (శ్రీనివాసులు)	403	-	చెన్నయ పాలెం	414, 416	
189				1.940	ఇతరులు	403	-	చెన్నయ పాలెం	414, 416	
190	416	4.7	అసైన్మెంట్	4.700	ఇతరులు	414	418 452	415	417 413	
191	417	4.06	పట్టా	4.060	ఇతరులు	413	418	416	420 419	
192	428	0.88	పట్టా	0.01	ఇతరులు	424, 429	427	423	430	
193					దాసరిరమణమ్మ (తిరుపాలు)	425	431	427, 429	374	
194	430	2.46	పట్టా	1.510	నక్కలశేషయ్య (ధలమంయ్య)	425	431	427, 429	374	
195					కాపులూరిఅనురాధ (శ్రీనివాసులు)	425	431	427, 429	374	
196					నక్కలచిరంజీవి (రమణయ్య)	446	374	435	432	
197					నక్కలహరనాథ్ (రమణయ్య)	446	374	435	432	
198	433	3.25	పట్టా	3.240	నక్కలశ్రీనివాసులు (రమణయ్య)	446	374	435	432	
199					నక్కలశేషయ్య (సుబ్బారావు)	446	374	435	432	
200					ఇతరులు	446	374	435	432	
201				1.230	వర్తినేనిబ్రహ్మయ్య (వెంకయ్య)	436	365 438	443	-	
202	437-1	4.36	పట్టా	0.710	ఇతరులు	436	365 438	443	-	
203				0.110	ఇతరులు	436	365 438	443	-	
204				0.400	ఇతరులు	436	365 438	443	-	
205	437-2		పట్టా	0.940	వర్తినేనిబ్రహ్మయ్య (వెంకయ్య)	436	365 438	443	-	
206				0.320	ఇతరులు	436	365,438	443	-	
207				0.650	ఇతరులు	436	365,438	443	-	
208	452	1.800	అసైన్మెంట్	1.800	ఇతరులు	416,418	చెన్నాయ పాలెం	చెన్నాయ పాలెం	418, 451	
209	456	0.48	పట్టా	0.480	ఇతరులు	438	457	454,455	365	
210	458	0.65	అసైన్మెంట్	0.65	ఇతరులు	438	457	455,455	366	
211	463	1.64	అసైన్మెంట్	1.64	ఇతరులు	462	464	చెన్నాయ పాలెం	461	
212					యల్లంటిబలరామయ్య (చిన కొండయ్య)	463	479	చెన్నయ పాలెం	465,466	
213					యల్లంటిరమణయ్య (రాములు)	463	479	చెన్నయ పాలెం	465,466	
214	464	19.88	అసైన్మెంట్	13.720	యల్లంటిశ్రీనివాసులు	461,463	467,478 479,480	చెన్నాయ పాలెం	465, 466	
215					ఇతరులు	461,463	467,478 479,480	చెన్నాయ పాలెం	465, 466	
216					యల్లంటినారాయణ (వెంకటేశ్వర్లు)	463	479	చెన్నయ పాలెం	465, 466	
217	466	3.42	అసైన్మెంట్	3.100	దేవళ్ళసుబ్బమ్మ (కొండయ్య)-ఇతరులు	468	467	465	464	
218	475	2.62	అసైన్మెంట్	2.62	దేవళ్ళ కొండయ్య (చిన్నయ్య)	468	467	465	464	
219	476	4.2	అసైన్మెంట్	4.20	దేవళ్ళకొండయ్య (చిన్నయ్య)	468	467	465	464	
220	477	3.64	అసైన్మెంట్	3.64	ఇతరులు	478	491	478	476,492	
221				1.770	పైనేడివీరబాబు (సోమనాయుడు)	467, 464	483,482	480,481	478	
222	479	5.58	పట్టా	1.770	పైనేడిశ్రీహరిబాబు (బ్రహ్మయ్య)	467,464	483,482	480,481	478	
223				2.040	ఇతరులు	467	483	480	478	
224	480-1	0.16		0.16	పైవిదినయమ్మ (వీరబాబు)	464	482	481	489	
225	480-2	0.17	అసైన్మెంట్	0.17	ఇతరులు	464	482	481	489	
226	480-3	0.07		0.07	పైవేదినారాయణమ్మ (బ్రహ్మయ్య)	464	482	481	489	
227	481-1	0.21		0.21	పైవేదినారాయణమ్మ (బ్రహ్మయ్య)	464	482	481	489	
228	481-2	0.18	అసైన్మెంట్	0.18	ఇతరులు	464	482	481	489	
229	481-3	0.11		0.11	ఇతరులు	464	482	481	489	
230	481-4	0.05		0.05	పైవిదినయమ్మ (వీరబాబు)	464	482	481	489	
231	482	0.6	పట్టా	0.600	ఇతరులు	479,481	-	-	483,484	
232	483	2.43	అసైన్మెంట్	2.43	ఇతరులు	478, 479	484	482	478	
233	484	4.84	పట్టా	0.500	ముదసల వెంకయ్య (నాయుడు)	483	485	482	478	
234				0.210	ముదసలశేషయ్య (వెంకయ్య)	483	485	482	478	
235				0.210	ముదసల వెంకటేశ్వర్లు (వెంకయ్య)	483	485	482	478	
236				3.920	ఇతరులు	483	485	482	478	
237	485	2.5	పట్టా	1.830	నూతలపాటి కోటప నాయుడు (కొండయ్య)	-	-	-	478,487	
238				0.670	ఇతరులు	-	-	-	478, 487	
239	486	5.62	పట్టా	2.800	మోదేపల్లి హరిబాబు (చిన కొండయ్య)	489	487	478	488	
240				2.720	ఇతరులు	489	487	478	488	
241	487	6.5	పట్టా	3.480	నూతలపాటి కోటపనాయుడు (కొండయ్య)	488	-	486,478	510	
242				3.020	ఇతరులు	488	-	486,478	510	
243	488	4.83	పట్టా	0.530	నూతలపాటి రవి (అంకయ్య)	494, 489	487	486	510	
244				0.540	నూతలపాటి రమాదేవి (కొండపనాయుడు)	494,489	487	486	510	
245				2.200	మోదేపల్లి హరిబాబు (చిన కొండయ్య)	494, 489	487	486	510	
246				1.560	ఇతరులు	494, 489	487	486	510	
247	489	6.5	పట్టా	0.730	నూతలపాటిరవి (అంకయ్య)	493, 490	488,486	478	510,494	
248				0.720	నూతలపాటి రమాదేవి (కొండపనాయుడు)	493,490	488,486	478	510,494	
249				5.050	ఇతరులు	493,490	488,486	478	510,494	
250	491	2.73	పట్టా	2.730	ఇతరులు	477	490	478	492	
251	494	8	అసైన్మెంట్	6.79	ఇతరులు	495,496	510	489,493	498,509	
252					చేపూరుమరియమ్మ (స్వామియేలు)	495	510	493,489	498,509	
253					అలూరిపాపయ్య (లక్ష్మయ్య)	495	510	493,489	498,509	
254					ఉప్పురమణమ్మ (జనమయ్య)	495	510	493,489	498,509	
255	496	3.00	అసైన్మెంట్	3.00	ఉప్పుయానాదమ్మ	358,472	497,494	495	501	
256	507	23.9	అసైన్మెంట్	21.23	ఇతరులు	510	537	516,526	512	
257					వల్లెపువెంకమ్మ (తిరుపతయ్య)	510	537	516,529	515	
258					వల్లెపు వెంకటేశ్వరరావు (వెంకటేశు)	510	537	516, 531	517	
259					వల్లెపు రమణయ్య (సుబ్బయ్య)	510	537	516, 531	517	
260	508	15.24	అసైన్మెంట్	14.18	సువర్ణ ఆదిలక్ష్మమ్మ (రమణయ్య)	509	503	507	499	
261					యల్లంటి ఆదిలక్ష్మమ్మ (నలయ్య)	509	503	507	499	
262					ధన్యాసిఆదెమ్మ (పిచ్చయ్య)	509	503	507	499	
263					పోట్లూరివినమ్మ (వెంకటేశ్వర్లు)	509	503	507	499	
264					కొండమూరి వెంకమ్మ (మస్తాన్)	509	503	507	499	
265					గాలంకి మాణిక్యమ్మ (మాలకొండయ్య)	509	503	507	499	
266					ధన్యాసి అచ్చామ్మ (సుబ్బయ్య)	509	503	507	499	
267					యల్లంటి కోటేశ్వరమ్మ (రాములు)	509	503	507	499	
268	509	5.72	అసైన్మెంట్	5.010	రాయని పిచ్చయ్య (చిన సుబ్బయ్య)	498	510	494	508	
269					రాయని రమణయ్య (చిన సుబ్బయ్య)	498	510	494	508	
270					రాయనినర్స (శేషయ్య)	498	510	494	508	
271					తప్పేటరాజమ్మ (కొండయ్య)	498	510	494	508	
272					ఇతరులు	498	510	494	508	
273					పద్రెనసీత (ప్రభాకర్)	498	510	494	508	
274					ఇతరులు	498	510	494	508	
275					పాలకీర్తి రాగమ్మ (వెంకటయ్య)	498	510	494	508	
276	511	2.29	అసైన్మెంట్	0.750	రాయని నాగేశ్వరరావు & ఇతరులు					
277	512	10.72	అసైన్మెంట్	4.600	చేవూరి లలితమ్మ (అంజయ్య)	514	రుద్రకోట	511, 510	513	
278					చేవూరి నానమ్మ (జయరావు)	514	రుద్రకోట	511, 510	513	
279					పరుసు అప్పమ్మ (సుబ్బారావు)	514	రుద్రకోట	511, 510	513	
280					పున్నేపల్ల విజయమ్మ (ఏసోబు)	514	రుద్రకోట	511, 510	513	
281					చేవూరి మరియమ్మ (ఇస్సాకు)	514	రుద్రకోట	511, 510	513	
282					ఉప్పు వెంకటరమనమ్మ (వెంకయ్య)	514	రుద్రకోట	511, 510	513	
283					పున్నేపల్లి లక్ష్మమ్మ (పెద్దయ్య)	512	519	రుద్రకోట	514	
284					చేవూరు సంతోషమ్మ (ఏసోబు)	512	519	రుద్రకోట	514	
285					చేవూరు సంతోషమ్మ (ఏసోబు)	512	519	రుద్రకోట	514	
286					చేవూరి వెంకమ్మ (ఇస్మాయిల్)	512	519	రుద్రకోట	515	
287					చేవూరి వెంకమ్మ (ఇస్మాయిల్)	512	519	రుద్రకోట	516	
288					చేవూరి వెంకమ్మ (ఇస్మాయిల్)	512	519	రుద్రకోట	514	
289					చేవూరు సంతోషమ్మ (ఏసోబు)	512	519	రుద్రకోట	515	
290					చేవూరు దేవయ్య (కోటయ్య)	512	519	రుద్రకోట	514	
291					పర్సు కొండమ్మ (కొండయ్య)	512	519	రుద్రకోట	514	
292					పర్సు కొండమ్మ (కొండయ్య)	512	519	రుద్రకోట	514	
293	513	14.08	అసైన్మెంట్	13.960	చేవూరి మరియమ్మ (ఇస్సాకు)	512	519	రుద్రకోట	515	
294					గౌరవేరు దయమ్మ (లజార్)	512	519	రుద్రకోట	514	
295					గౌదపేరు సునీత (పేతురు)	512	519	రుద్రకోట	514	
296					చేవూరు కొండమ్మ (జంగయ్య)	512	519	రుద్రకోట	514	
297					చెవ్వరు రమణమ్మ (కొండయ్య)	512	519	రుద్రకోట	514	
298					చెవ్వరు రమణమ్మ (కొండయ్య)	512	519	రుద్రకోట	514	
299					చెవ్వరు కొండమ్మ (జంగయ్య)	512	519	రుద్రకోట	514	
300					చెవ్వరు శ్యామమ్మ (రామయ్య)	512	519	రుద్రకోట	514	
301					చెవ్వరు మరియమ్మ (రవి)	512	519	రుద్రకోట	514	
302					ఆకిలగుంట కొండమ్మ (కోటయ్య)	512	519	రుద్రకోట	514	
303					గుండెమడుగుల సుబ్బమ్మ (యాకోబు)	512	519	రుద్రకోట	514	
304					దేవండ్ల లక్ష్మమ్మ (కొండయ్య)	512	519	రుద్రకోట	514	
305					పున్నేపల్లి మర్తమ్మ (కోటయ్య)	512	519	రుద్రకోట	514	
306					చెవ్వరు ఎమిల్లమ్మ (బ్రామయ్య)	512	519	రుద్రకోట	514	
307					పున్నేపల్లి సుశీలమ్మ (దేవదానం)	512	519	రుద్రకోట	514	
308					చేవ్వరి లలితమ్మ (అంజయ్య)	512	519	రుద్రకోట	514	
309					చేవూరు దేవయ్య (కోటయ్య)	512	519	రుద్రకోట	514	
310					చేవూరి నానమ్మ (జయరావు)	512	519	రుద్రకోట	514	
311					చేవూరి మరియమ్మ (ఇస్సాకు)	512	519	రుద్రకోట	514	
312					పరుసు అచ్చమ్మ (సుబ్బారావు)	512	519	రుద్రకోట	514	
313					చేవూరి మరియమ్మ (ఇస్సాకు)	512	519	రుద్రకోట	514	
314					తమ్మిసెట్టి వెంకమ్మ (రమణయ్య)	512	519	రుద్రకోట	514	
315					ఉప్పు వెంకటరమనమ్మ (వెంకయ్య)	512	519	రుద్రకోట	514	
316					చేవూరు మరియమ్మ (స్వామియేలు)	515	513	510	518	
317					పర్సు సులోచనమ్మ (కొండయ్య)	515	513	510	518	
318					చేవూరి మరియమ్మ (ఇస్సాకు)	515	513	510	518	
319					పాలేటి ఇందిరమ్మ (కొండయ్య)	515	513	510	518	
320					గౌదపేరు రమణమ్మ (సుబ్బారావు)	515	513	510	518	
321					గౌదపేరు సుందరమ్మ (ప్రభాకర్)	515	513	510	518	
322					గౌదపేరు ప్రమీలమ్మ (చిన్నకోటయ్య)	515	513	510	518	
323					గౌదపేరు సుబ్బమ్మ (యేసు)	515	513	510	518	
324					గౌదపేరు సుందరమ్మ (ప్రభాకర్)	515	513	510	518	
325					పున్నేపల్లి సుందరమ్మ (సుందరరావు)	515	513	510	518	
326					చేవూరి వెంకమ్మ (ఇస్మాయిల్)	515	513	510	518	
327	514	8.46	అసైన్మెంట్	8.460	చేవూరి వెంకమ్మ (ఇస్మాయిల్)	515	513	510	518	
328					చేవూరి వెంకమ్మ (ఇస్మాయిల్)	515	513	510	518	
329					చేవూరి సొంతోషమ్మ (ఏసోబు)	515	513	510	518	
330					చేవూరు చిన్నమ్మ (ఏసోబు)	515	513	510	518	
331					పర్సు వెంకట శేషమ్మ (మాల్యాద్రి)	515	513	510	518	
332					పున్నేపల్ల_విజయమ్మ (ఏసోబు)	515	513	510	518	
333					గోచిపాతల మరియమ్మ (ఏసోబు)	515	513	510	518	
334					గోచిపాతల సులోచన (కోటేశ్వర రావు)	515	513	510	518	
335					గోచిపాతల మరియమ్మ (ఏసోబు)	515	513	510	518	
336					గోచిపాతల కోటేశ్వరమ్మ (దేవదాసు)	515	513	510	518	
337					చెవ్వరు చెంచంమా (దానియేలు)	515	513	510	518	
338					పున్నేపల్లి పరిశుద్ధం (ఇస్సాకు)	515	513	510	518	
339					పున్నేపల్లి సుశీలమ్మ (దేవదానం)	515	513	510	518	
340					గౌదపేరు కాంతమ్మ (విల్సయ్య)	-	516,517	514	510	
341					చేవూరు సుశీలమ్మ (సుబ్బారావు)	-	516,517	514	510	
342					చేవూరు వసమ్మ (ఏలియా)	-	516,517	514	510	
343					చేవూరు మరియమ్మ (స్వామియేలు)	-	516,517	514	510	
344	515	9.95	అసైన్మెంట్	9.950	చేవూరి మరియమ్మ (ఇస్సాకు)	-	516,517	514	510	
